

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 3 మార్చి 2025 పేజీలు 8


### నేటి తరానికి సీనియర్ సిటిజన్స్

# ఆదర్శంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నేటి తరానికి సీనియర్ సిటిజన్స్ మార్గదర్శకులుగా ఉండి మంచి, చెడులను తెలియజేస్తూ వారికి సన్మార్గాన్ని చూపాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ వేంకటేశ్వర కాలనీ వెస్ట్ నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి అమూల్యమైన సేవలందింస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విజయ్ హరీష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు సమ్మయ్య, శంకరయ్య, రామ్ చందర్, రాజ్ కుమార్, ఆంజనేయులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన కాలనీలో 53 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

**పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డిలు**




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీ నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ శాతవాహన కాలనీ రోడ్ నెంబర్ 3,4,8 లలో రూ.53 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటూ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధికి నిధులను సమకూర్చుకొని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ ధర్పల్లి మాట్లాడుతూ లింగోజిగూడ డివిజన్ పరిధిలో అన్ని సమస్యలను ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు .అదేవిధంగా ముఖ్యంగా ప్రజలు కడుతున్న పన్నులతోనే కాలనీలలో కాలనీ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్,కందికంటి శ్రీధర్ గౌడ్, మనోజ్ ,ప్రవీణ్ రెడ్డి,జూపల్లి ప్రవీణ్, నరేందర్, నరేష్, వెంకటేశ్వర్లు, మధుసాగర్, రాజేందర్ కాలనీ వాసులు గోపాల్ రెడ్డి (అధ్యక్షులు), శ్రీపాతి రావు (జనరల్ సెక్రటరీ), అశోక్ గౌడ్, రవి కుమార్, జగదీష్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, రాఘవేందర్ రాజు, వెంకట్ రమణ చారీ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లోఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను

# 15రోజుల్లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉపాధ్యాయులు,విద్యార్థుల పఠన గ్రహణ శక్తిపై దృష్టిని సారించి ,పెండింగ్‌లోఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను 15 రోజుల్లోగా యు.డి.ఐ.డి.ని పూర్తి చేయాలనిని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిప్యూటీ ఈ.ఓ.,డిప్యూటీ ఐ.ఓస్.,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు,ఎం .ఎన్.ఓ.లు,ఈ.ఈ.,ఈ.ఈ.ఈ.లతోకల్సి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు,ఎఫ్.ఎల్.ఎన్., ఎ.స్.సి.,ఫలితాలు,యు.డి.ఐ.ఎస్.ఈ. కార్యక్రమాలప మండలాల వారిగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లోనున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను యుద్ధ ప్రాతిపదికన 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. డిప్యూటీ ఐ.ఓస్.లు తమ పరిధిలోని పాఠశాలల్లో 100 శాతం ఎఫ్.ఎల్.ఎన్. సందర్శన చేయాలని,విద్యార్థుల పఠన గ్రహణ శక్తిపై దృష్టి పెట్టి,విద్యార్థులందరు పఠన పటిమను పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇంకా విద్యా సంవత్సరంలో ఇంకాక 50 రోజులు మిగిలి ఉన్నందున తధానుగుణంగా తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. డిప్యూటీ ఈ.ఓ.లు తమ పరిధిలో మెరుగైన ఫలితాలను సాధించడంలో ఉత్తమ పద్ధతులను అవలంభిం చాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డిప్యూ టీ, ఈ.ఓలు, డిప్యూటీ ఐ.ఓస్. లు,ఈ.ఈ. ,ఏ.ఈ.లు, ఎం.ఎన్.ఓ.లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### మిలిటరీ బలగాల క్యాంపులను

# వెంటనే ఎత్తివేయాలి

- ప్రజా సంఘాలు
- ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా కరపత్రం ఆవిష్కరణ
- ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్
- మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అంతార్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ (విముక్తి) రాష్ట్ర నాయకురాలు పెర్క సునిత అన్నారు. తెలుగు రాష్ట్రాలల్లో మార్చి 1నుంచి 30 వరకు జరిగే అంతార్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఎత్తిపట్టండి అంటూ ప్రగతిశీల మహిళా పిఓడబ్ల్యూ (విముక్తి) రెండు రాష్ట్రాల కమిటి సంయుక్తంగా

మిగతా 2లో

# టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలి

- మానవ మేధస్సుతోనే టెక్నాలజీ ఆవిష్కరణ సాధ్యం,
- ఎం. కృష్ణప్రసాద్ శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలని ,సాంకేతికత అభివృద్ధి వల్ల నిరుద్యోగ హననం కాకూడదని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు.శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో సీపీఐ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా "సాంకేతికత అభివృద్ధి నిరుద్యోగ సమస్య" అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా ఎం.కృష్ణప్రసాద్ హాజరయ్యారు.ఈ సదస్సు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. ముగింపు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,టెక్నాలజీ ప్రపంచాన్ని మలచడంలో ఉన్న అవకాశాలను వినియోగించు కునే విధంగా నూతన ఆవిష్కరణలు సాగాలని, సాంకేతికత అభివృద్ధి అవసరమే కాని నిరుద్యోగ అవకాశాలు అందరికీ అందినప్పుడే టెక్నాలజీ అభివృద్ధి కాంక్షిస్తుంది.అది సమాజానికి మేలు చేయాలి. మానవ మేధస్సుతో అవసరం లేకుండా టెక్నాలజీ సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. సాంకేతికత చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నది ,కానీ ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు,నైతిక విలువలు నిలకడగా ఉండాలన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజీఐ),క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్టెండెడ్ రియాలిటీ ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ వంటి సాంకేతిక పరిణామాలు ఎలా ప్రపంచాన్ని మార్చగలవో వివరించారు. రేడియోలు మాయమయ్యాయి, టీవీలు వచ్చాయి. ఇప్పుడు పాడ్కాస్టుల హవా.. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ మానవ అవసరాలు ఎప్పటికీ మారవని అన్నారు.సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించ కపోతే అది ప్రమాదకరమవుతోందని హెచ్చరించారు. భవిష్యత్తు నిర్మాణం అంటే కేవలం రేపటి రోజుల్లో జీవించడం కాదు అని.. రేపటిని నిర్మించడం అని వారు ఉద్ఘాటించారు.ఇదే స్ఫూర్తి తో సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ అభివృద్ధి జరగాలన్న ఆవశ్యకత ఉందన్నారు.డ్రోన్లను వ్యవసాయాన్ని సమర్థవంతం గా మార్చగలవని, అదే డ్రోన్స్ విధ్వంసానికి ఉపయోగిస్తే అది ప్రమాదకరమని హెచ్చరించారు. అందుకే ప్రతి టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదని హెచ్చరించారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంటున్న కొద్దీ..సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ..సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీ సామర్థ్యం అధికంగా ఉన్న యువత సైబర్ నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారో ఆలోచించాలన్నారు. సైబర్ నేరాలపైన కేవలం ఒక కాలర్ ట్యూన్ పెట్టి..ఆపలేమని కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించారు.ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, జరుగుతున్న దుష్పరిణామాలను ఆపడం ప్రభుత్వాలకు పెద్ద సవాలుగా మారిందన్నారు. పెట్టుబడిదారీ అగ్రరాజ్యం అమెరికా దేశ విధానాలు కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ వేస్తున్నా రని, అందుకే అర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వస్తే ఉద్యోగ అవకాశాలు పోతాయనే ప్రచారాన్ని ఎలాన్ మాస్క్ వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి లు సంయుక్తంగా మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. 'ప్రతి రోజూ భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాటి విద్యుత్, వాటర్ వినియోగంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు' అని అన్నారు. అంతేకాక, టెక్నాలజీ వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావం. గురించి తగిన అధ్యయనం లేకుండా ముందుకు వెళితే భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుందని హెచ్చరించారు. ఐఓటీ, మొబైల్ యాప్లు, డేటా స్టోరేజ్ ఇవన్నీ పెరుగుతున్నాయి. కానీ, అవి ఎంత గా పర్యావరణ భంగాన్ని కలిగిస్తున్నాయో ఆలోచించాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ నిరక్షరాస్యత ఉన్న జనాభాకి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించాలని అన్నారు. డిజిటల్ విభజన పెరుగుతున్న కొద్దీ సమాజంలో మరింత విభజన వస్తుందన్నారు. టెక్నాలజీ అందరికీ సమానంగా అందినప్పుడే సమాన అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర సమితి సభ్యులు చంద్రశేఖర్, మాజీద్ అలీ ఖాన్,సతీష్, మహేష్, కళ్యాణ్ ,ప్రీతం, సోహైల్, మహేందర్, రాష్ట్ర లైబ్రరీ సమస్య లు పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సాయిలు, సంజయ్ లతో పాటు 120మంది పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుడు రాష్ట్ర నేత గణేష్ విప్లవ గేయాలు ఆహూతులను అలరించాయి.

## దశలవారీగా మియాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని విడియా కాలనీ,డాక్టర్స్ రెడ్డిస్ కాలనీలలో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీల వారితో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విడియా కాలనీ వాసులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,చుక్క రాములు, రమేష్, సుప్రజ, శ్రీనివాస్, జగన్, సర్వోత్తమ్ రెడ్డి, వెంకటేశ్వరావు, తిరుమల రావు, సుధాకర్, వెంకన్న, సూర్యనారాయణ, ఎంవీ రావు, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీవాసులు జ్ఞాన శేఖర్, శ్రీకాంత్, శివయ్య, నాగరాజు, రంగారావు, జుక్కల రామరావు, జితేంద్ర రెడ్డి, నరసింహ రావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమా లలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు , కర్ణాటక గాత్ర కచేరి ఎంతగానో అలరించాయి. కుమారి షైక్ నాడియా బృందం తన కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా భో శంభో, మూషిక వాహన, మహిషాసుర మర్దిని అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీ నవ లాస్య కళానిలయం వారి షిహాప్స్ బృందం కర్ణాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. బ్రహ్మమురారి, అయిగిరినందిని, గణపతి మొదలైన పాటలను అధ్య, శ్రీహరిని, కావ్యశ్రీ, తీక్షిక, శ్రేష్ఠ, హవిషా లు ప్రదర్శించి ఆలపించారు. వినాయక కౌతం, మూషిక వాహన, పుష్పాంజలి, సరస్వతి, శివ నామము, లక్ష్మి గీతం, నమశ్శివాయతే, దశావతరాలు, జతిస్వరం, తారంగం, తిల్లాన, బ్రహ్మమొక్కటే మొదలైన అంశాలను పర్ణిక, త్రిపుర, రిషిత్, జాను, శ్రద్ధ, మహాలక్ష్మి, స్నేహ, భవ్య, మోక్ష శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మిలిటరీ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేయాలి

మొదటి పేజీ తరువాయి : ప్రచురించిన కరపత్రాలను ప్రజా సంఘాల ప్రతినిధులు ఆదివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని మహనీయుల విగ్రహాల ఎదుట ఆవిష్కరించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రధాని మోది, కేంద్ర మంత్రి అమిత్ షాలు రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారుస్తున్నారని విమర్శించారు. మావోయిస్టులను నిర్మూలించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో తప్పుడు సమాచారం చేస్తూ వందలాది మంది ఆదివాసి మహిళలు, అమాయకులను పొట్టనపెట్టుకుంటుందని మండిపడ్డారు. 2026వ సంవత్సరం లోపు మావోయిస్టు రహితంగా చేస్తామని చెబుతున్న కేంద్రం తీరు మార్చుకోవాలన్నారు. మిలిటరీ బలగాలతో దాడులు చేయించడం సరికాదని, వెంటనే క్యాంపులను ఎత్తివేసి, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బండకింది సింగరయ్యగౌడ్, బీఎస్పీ అధ్యక్షులు యాకస్వామి, టీయుజేఏసీ శాంతి చర్చల సభ్యుడు చంద్రన్న ప్రసాద్, కార్యదర్శి తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, యాదగిరి, డొలక్ యాదగిరి, రామగిరి విజయ్ శంకర్, మహంకాలి భిక్షు, కొన్నె వేణు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు సేవలు మరువలేనివి

### టీ.పి.సి.సి. కార్యదర్శి, పడకంటి రాజు చారి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి ని టీ.పి. సి. సి, కార్యదర్శి, పడకంటే రాజు చారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా, శ్రీపాద రావు కుమారుడు, రాష్ట్ర మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను, రాజు చారి కలిశారు. తనకు గురువు, రాజకీయ ఓనమాలు వంట పట్టించి, నిజాయితీ రాజకీయాలు, ప్రజలకు సేవ చేస్తూ, వారి హృదయా లల్లో నిలిచి పోవాలని నిర్దేశించిన, గొప్ప ప్రజా నాయకులు నేడు ప్రజల మధ్యలో లేకపోవడం తీర్చలేని లోటని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఆయన అడుగు జాడల్లో, ఆయన చూపించిన మార్గంలో తాను ఏ రోజు విస్మరించలేదని రాజు చారి స్పష్టం చేశారు. శ్రీపాద రావు వారసత్వా న్ని కొనసాగిస్తూ, మంథని ప్రజలకు తండ్రి లేని లోటు లేకుండా, నిత్యం వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, పరిస్కారం దిశగా అధికారులను అప్రమత్తం చేస్తున్న శ్రీధర్ బాబు నాయకత్వం లో, తాను కాంగ్రెస్ లో రాణించడం గర్వంగా ఉందన్నారు. ఈసందర్భంగా సుమారు 5వందల మందికి పైగా పళ్ళు, పాలు, బిస్కెట్, బ్రేడ్ టవళ్లు రాజు చారి నాయకత్వంలో పంపిణి చేసారు.

# మహా యాగం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : :ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లా పిఠాపురం లో గల వేణు గోపాల స్వామి గుడి వీధి లో సావిత్రు కాథక్ చయన మహా యాగం సందర్భంగా పూర్ణాహుతి జరిగింది. ఈ పూర్ణాహుతి కార్య క్రమం లో వేద పండితులు ఉప్పులూరి సత్యనారాయణ అవధాని రాం బాబు మొదలగు 20 మంది పండితుల చేత ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. బీజేపీ తెలంగాణ నేత, మైధిలి చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ మీనాక్షి గిరి ధారి మరియు వారి సభ్యుల చే నిర్వహించిన ఈ పూర్ణాహుతి కార్యక్రమం లో దక్షిణ రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేశారు. బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు

గీతా మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ భక్తి కార్యక్రమం లో పాల్గొని వేద పండితుల చేత ఆశీర్వాదం పొందారు. త్రేతా యుగంలో భారద్వాజ మహర్షి ఈ యాగం చేశారని ప్రతీతి. అటు తర్వాత ఆయన వంశం కు చెందిన వారు కలియుగం లో 1320 లో ఈ సావిత్రు కారక్ చయన మహా యాగం చేశారని చరిత్ర చెబుతోందని మీనాక్షి అన్నారు. పూర్ణాహుతి అయ్యిన తర్వాత అందరికీ పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు:

# ఘనంగా మహారాణాప్రతాప్ సింగ్ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమం

## ఏడాది క్రితం భారీ విగ్రహ ప్రతిష్ట- నేడు రెండు భారీ కత్తుల విగ్రహ ప్రతిష్ట.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం చౌరస్తాలోని 21 అడుగుల భారీ మహారాణాప్రతాప్‌సింగ్ విగ్రహంవద్ద విగ్రహ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ కార్యక్రమం,27 అడుగుల రెండు భారీ కత్తుల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వేడుకలను విగ్రహ ప్రతిష్ట వ్యవస్థాపక అధ్యక్షులు ఠాకూర్ సురేందర్‌సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ విగ్రహ కళాకారుడు అయిన సుందర్‌సింగ్ చేతులమీదుగా 21 అడుగుల రెండు భారీ కత్తులు (తల్వార్‌లు)రూపుదిద్దుకున్నాయి. ఈ రెండు విగ్రహాలకు విగ్రహ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ వేడుకల్లోనే మహారాణాప్రతాప్‌సింగ్ విగ్రహానికి ఇరు వైపుల భారీ ఏత్తుగల రెండు కత్తులను వ్యవస్థాపకులు ఠాకూర్ సురేందర్‌సింగ్ చేతులమీదుగా ప్రతిష్టించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ, భారీ ఏత్తుగల రెండు కత్తుల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సురేందర్‌సింగ్ ప్రత్యేకంగా మహారాణాప్రతాప్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన మాజీ డిజిపి గోపినాథ్‌రెడ్డి,కార్పొరేటర్లు జి. శంకర్‌యాదవ్,లాల్‌సింగ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నేతలు,మహారాణాప్రతాప్ అభిమానులు, ఆత్మీయులు, సంఘ సేవకులు,పలు కుల సంఘాల ప్రతినిధులు,పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఠాకూర్ సురేందర్‌సింగ్ ప్రత్యేకంగా విగ్రహ ప్రతిష్టకు,రెండు భారీ కత్తుల ప్రతిష్టకు ఎంతో సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్‌పై గ్లోబల్ పోరాటంలో భారతదేశం ఎంతో కీలక పాత్రను పోషిస్తోంది-డా. బుర్రి రంగారెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః యాంటీ బయోటిక్స్ రెసిస్టెన్స్‌పై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో భారతదేశం ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని ఇఫ్కాయ్ అధ్యక్షులు డా. బుర్రి రంగారెడ్డి అన్నారు. మార్చి,న మాస్కోలోని రాడిసన్ స్లావియాన్స్కియా హోటల్‌లో జరిగిన 3వ రష్యన్ కాంగ్రెస్ ఆఫ్ మెడికల్ మైక్రో బయోలాజీ,ఇన్ఫెక్టోలజీ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో ప్రధానంగా "యాంటి మైక్రోబయల్ చికిత్స ,డయాగ్నోస్టిక్స్‌లో ఆవిష్కరణలు-భారతదేశంలో యాంటి మైక్రోబయల్ చికిత్స నిర్వహణలో వివాదాలను ఏదుర్కొవడం" అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స అత్యంత ఆందోళనకరమైన సమస్యగా మారిందని, ఇది భారతదేశంలో అంటు వ్యాధుల చికిత్సకు సవాల్‌గా నిలుస్తుందన్నారు. ఎ.ఎం.ఆర్.ను ఏదుర్కొనడానికి కొత్త చికిత్స విధానాలు ఆధునాతన డయాగ్నోస్టిక్స్ అవసరమన్నారు. ఏ.ఎం.ఆర్.ను సమర్ధవంతంగా ఏదుర్కొడానికి బ్యాక్టిరియోఫేజ్-ఆధారిత థెరపీలు, యాంటీమైక్రోబయల్స్ మైక్రోబైయోమ్స్‌తో ఉత్పన్నమయ్యే ఏజెంట్లతో, వచ్చే జనరేషన్‌యాంటి బయోటిక్స్ అందుబాటులోకి రావల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కేశవస్వామినగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ స్కీమ్ బ్యానర్ ఆవిష్కరణ

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః జియాగూడ కేశవస్వామినగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో బస్తీ కమిటీ అధ్యక్షులు దర్పల్లి నర్సింహులు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ స్కీమ్ కార్యక్రమంకు సంబంధించిన బ్యానర్స్‌ను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.జె.పి. గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి,జాయింట్ కన్వీనర్ సంజీవ్,బస్తీవాసులు బాబూరావు,దర్పల్లి లక్ష్మణ్,మూర్తి,జి.వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు పైబడిన 100 మంది వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను అందజేశారు. ప్రారంభంలో కేశవస్వామినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దర్పల్లి నర్సింహులు ముఖ్య అతిథులకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.




# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి,ప్రజల ఆదరణను చూరగొన్న వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావుఅని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్ పలాని అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీత దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారంకోసం నిరంతరం పోరాడుతూ శాసన సభ్యులుగా, అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన ప్రజలకు అందించిన సేవలు ఏప్పటికి మరువలేనివన్నారు. 1964నుంచి 1999వరకు ప్రజల అభ్యున్నతికోసం ఏనలేని కృషి చేశారని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొరదాల పుల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మహేందర్ నాయక్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఇటీవల మృతి చెందిన కొరదాల పుల్లమ్మ పెద్దకర్మ సందర్భంగా సాయిబాబానగర్ లోని నివాసంలో ఆమె చిత్రపటానికి ఆదివారం దీనబంధుకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లమ్మ తనయుడైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద విద్యాసంస్థల అధినేత డాక్టర్ కొరదాల నరేష్ ను ఈ సందర్భంగా మహేందర్ నాయక్ పరామర్శించి సానుభూతి తెలిపారు. పుల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మహేందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్థానికులు పాల్గొన్నారు.

# వరుణ్ డెవలపర్స్ సి.యం.డి రమేష్ నాయుడుకు డాక్టరేట్

- డాక్టరేట్ అందజేసి సత్కరించిన వాషింగ్‌టన్ డిజిటల్ యూనివర్శిటి
- శుభాకాంక్షలు తెలిపిన డైరెక్టర్లు, మార్కెటింగ్ లీడర్స్, అభిమానులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవరుణ్ డెవలపర్స్ సి.యం.డి కోరె రమేష్ నాయుడుకు అరుదైన డాక్టరేట్ దక్కింది. మార్కెటింగ్ మేనేజ్‌మెంట్‌లో రమేష్ నాయుడు అందించిన విశిష్ట సేవలను గుర్తించిన వాషింగ్ టన్ డిజిటల్ యూనివర్శిటి యు.ఎస్.ఎ వారు రమేష్‌నాయుడుకు డాక్టరేట్ అందజేసి ఘనంగా సత్కరించారు. డిల్లీలో జరిగిన ఓ ప్రత్యేక కార్రక్రమంలో డాక్టరేట్ అందుకున్న రమేష్ నాయడుకు ఎయిర్‌పోర్ట్‌లో వరుణ్ డెవలపర్స్ డైరెక్టర్లు, మార్కెంటింగ్ లీడర్స్, సిబ్బంది, అభిమానులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెటింగ్ రంగంలో తన విశిష్ట సేవలను గుర్తించిన వాషింగ్‌టన్ డిజిటల్ యూనివర్శిటీ వారు తనను డాక్టరేట్‌తో సత్కరించి గౌరవించడం చాలా సంతోషంగా ఉందని, దీనితో తనపై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో పేద,మధ్యతరగతి వారి అభిరుచులకు అనుగుణంగా మార్కెటింగ్ రంగంలో తన సేవలను అందిస్తానని ఈ సందర్భంగా రమేష్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సుధాకర్, విజయ్, సంధ్య, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, యాదయ్య, మహేష్‌లు ఉన్నారు.



**PUBLIC NOTICE**

The General Public are hereby informed that, my client Mrs. Kuruganti Kavitha Devi is intending to purchase agricultural land situated in Sy. Nos'.16ఆ/2, 17/ఆ3/2, 18/ఆ/2, admeasuring Ac.0-08.3 Gts, in Sy.Nos'.16ఆ/3, 17/ఆ3/3, 18ఆ2/3, admeasuring Ac.0-08.3 Gts, and in Sy.Nos'.16ఆ/4, 17/ఆ3/4, 18/ఆ2/4, admeasuring Ac.0-08.3gts., totally admeasuring Ac.O-25Gts, situated at Lashkerguda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State from the landowners, Sri, Naganandi Venkata Narayana & Sri. Rudraraju Srinivasa Raju; and it is also hereby informed that, my client had already paid part sale consideration. If anybody has got any objection against the proposed sale, they shall approach the undersigned within 15 days from the date of this notice, failing which, it is deemed that, there are no claims and objections. Thereafter, my client will proceed with registration of Sale Deed and afterwards no claims will be entertained.

Mr. P Vishnu Vardhan.
Advocate
Office at - 334, JVV Colony, KPHB, Kukatpally, Hyderabad - 500 085. Cell:80088 48540

# మధురానగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సామాజిక భవనంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి కాలనీ వాసుల నుండి అనూహ్య స్పందన లభించింది. కాలనీ వాసులు అధిక సంఖ్యలో (సుమారు 250 కి పైగా) తరలివచ్చి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో వారు వివిధ విభాగాలకు సంబంధించిన డాక్టర్ల ద్వారా చికిత్సలు, సలహాలు పొందారు. ఈ వైద్య శిబిరంలో యశోధ హాస్పిటల్, సోమాజిగూడ నుండి కార్డియాలజీ, ఆర్థోపెడిక్, ఇంటర్నల్ మెడిసిన్, గ్యాస్ట్రాలజీ, పీడీయాట్రిక్, గైనకాలజీ విభాగాలనుండి డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వై.అఖిల్, డాక్టర్ సంపత్, డాక్టర్ తరుణ్ బీరం, డాక్టర్ సురేశ్, డాక్టర్ అనూషా, డాక్టర్ శారదా వాణి.ఎన్ తదితరులతోపాటు మ్యాక్స్ విజన్ సోమాజిగూడ నుండి డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాజా, క్లోవ్ డెంటల్ హాస్పిటల్ సోమాజిగూడ నుండి డాక్టర్ నదీమ్ తదితరులు తమ సేవలందించారు. అదేవిధంగా డాక్టర్ల సలహాపై ఇసిజి, 2డి ఇకో కూడా ఉచితంగా తీశారు. ఈ సందర్భంగా మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారితోపాటు సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీలు సాంబశివరావు, ఐ.రాజేంద్రప్రసాద్, బ్లాకు మెంబర్లు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంస్థ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో సేవలందించిన యశోధ హాస్పిటల్, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్లకు, వారి సహాయకులకు, సంస్థ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత డెర్మాటలజీ ఈఎన్‌టీ వైద్య శిబిరానికి విశేష స్పందన

**లిమరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలు : డైరెక్టర్ కమలాకర్.**

**లినిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యం : సిఇఓ డా.యోబు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సమాజంలోని నిరుపేదలకు అతి తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు ఆసుపత్రిలోని మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే ఆసుపత్రి ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుందన్నారు. ఆదివారం ఆసుపత్రిలో నిర్వహించిన డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నా రన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, విక్రందేవ్ రావు,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి స్థానికల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ వైద్య శిబిరంలో చెవి నొప్పి, వినికిడి సమస్య, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేడు శ్వాస, అలర్జీలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్.శ్వేత, డాక్టర్ లావణ్యలు ఈ వైద్య శిభిరాన్నిపర్యవేక్షించారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సిటి స్కాన్ వేయి రూపాయలకు, ఎంఆర్ఐ స్కాన్ రూ.2 వేలకే చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరీక్షలతో పాటు మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు,అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరుచుట్లు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయడం జరిగిందన్నారు.డాక్టర్లు సి.స్వాతి, డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. డాక్టర్ల సలహామేరకు రోగులకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐ ఎం పి, ఓఏఈ వైద్య పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. వినికిడి పరికరాల కొనుగోలు చేసే రోగులకు ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డిఎంఓ లకు, అడ్మిన్ మేనేజర్లకు, పారా మెడికల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు ప్రారంభానికి చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వివిధ కాలనీ లలో పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ, కమ్యూనిటి హాల్ తదితర అభివృద్ధి పనులు ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకుంటాన ని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ హనుమాన్ నగర్ కాలనీల ప్రజలు కార్పొరేటర్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ కాలనీలలో ఇంకా పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్, రోడ్డు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. దీనికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి,అధికారులతో మాట్లాడి, ఆయా పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టేలా తగు చర్యలు తీసుకుం టానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు, కిషోర్,సయ్యద్ అక్తర్,కాలనీల ప్రతినిధులు నర్సింగ్ రావు, మాధవన్, అంజయ్య, ముత్యాలు, ఉమా, కుమార్, సత్యప్రకాష్, రామకృష్ణ,పాల్, అనసూయ, శ్యామల,మునమ్మ, లక్ష్మి, విజయ,భారతి తదితరులు పాల్గొన్నారు

## మాతృ శ్రీ నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో.....

# ఉత్సాహంగా 5కె రన్

**పాల్గొన్న పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్ఎస్కె ప్రసాద్**




మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ కాలనీలో మాతృ శ్రీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో %వీ=ఔా 4ష్ట్ర% ఎడిషన్ 5%ఖ% రన్ నిర్వహించారు. ఈ మారథాన్ లో మాజీ భారత అంతర్జాతీయ క్రికెటర్ మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్ ఎస్ కె ప్రసాద్,పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొని 5%ఖ% రన్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుందని ఎంతో మందికి స్ఫూర్తి గా నిలుస్తుందని అన్నారు. వృద్ధులు ,యువత , చిన్న పిల్లలు పాల్గొనడం సంతోషమని , ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం ,ప్రశాంతత చేకూరుతుందని, పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాతృ శ్రీ నగర్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అధికారికంగా భక్త రామదాసు జయంతి ఉత్సవాలు



ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : కళలను కళాకారులను చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం మనదని, ఇకపై ప్రతి యేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భక్త రామదాసు గా పిలవబడే కంచర్ల గోపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. రానున్న ఉగాది పండుగ రోజున గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల ప్రదానోత్సవం జరగనున్నదని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో శ్రీ భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించార గత దశాబ్ద కాలపు ప్రభుత్వంలో కళాకారులకు ప్రోత్సాహమే లేదని, ప్రతి యేటా ఇవ్వాల్సిన నంది అవార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని మల్లు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంగా గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అలేఖ్య పుంజాల విజ్ఞప్తి మేరకు నాటక రంగంలో రాణిస్తున్న కళాకారులను కూడా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. నంది నాటకోత్సవాల మాదిరిగా ప్రతి యేటా రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

## గుర్నాథమ్ చెరువు సుందరీకరణ పనుల పరిశీలన





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరిస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు .



అభిషేక్ మరియు లిఖిత రెండవ వివాహ వార్షికోత్సవం సందర్భంగా –
డాక్టర్ శివలాల్ కాంగ్రెస్

# హిమాలయ వెల్‌నెస్ స్మైల్ ముస్కాన్ ప్రారంభించిన పివి సింధు






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ బీ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తన ముస్కాన్ చొరవను ప్రకటించింది.హిమాలయ వెల్నెస్ ఆదివారం బ్యాడ్మిం టన్ క్రీడాకారిణి పివి సింధుతో కలిసి పనిచేస్తున్నట్లు ప్రకటించింది, ఆమె చీలిక పెదవి వైద్య పరిస్థితి గురించి అవగాహన పెంచుతుందని ,జీవితాన్ని మార్చే చికిత్స కోసం సరైన సమయంలో ఎక్కువ మంది పిల్లలను గుర్తించేలా చూస్తుందని, ఉచితంగా అందించబడుతుందని అన్నారు.సరైన పోషకాహారం, ప్రసంగం మరియు మొత్తం అభివృద్ధిని పొందడంలో ఇబ్బందులు వంటి చీలిక పరిస్థితులతో బాధపడు తున్న పిల్లలు ఎదుర్కొంటున్న విస్తృత ఆరోగ్య సవాళ్లను కూడా ఆమె పరిష్కరిస్తుందని తెలిపారు.2016 నుండి భారతదేశంలోని 600 కి పైగా జిల్లాల నుండి 2,000 మందికి పైగా పిల్లలకు ఉచిత క్లెఫ్ట్ లిప్ సర్జరీలను నిర్వహించినట్లు వెల్నెస్ కంపెనీ తెలిపింది."ఆత్మవిశ్వాసం పిల్లల భవిష్యత్తును రూపొందిస్తుంది. ఇది వారి కలలను వెంబడించడానికి సంకోచం లేకుండా ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి వారికి ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.. ప్రతి బిడ్డకు ఆ బలానికి అర్హత ఉంది మరియు వారు పరిమితులు లేకుండా ఎదగగలరని నిర్ధారించడంలో క్లెఫ్ట్ కేర్ యాక్సెస్ కీలక పాత్ర పోషిస్తుంది, "అని సింధు అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు**





హయత్ నగర్, మేజర్ న్యూస్ః మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నభూతో నా భవిష్యత్ అన్నట్లుగా సుమారు 10,000 మంది మహిళలు పాల్గొని ఎంతో ఆనందించారు. ఉచిత తంబోల ఆరు రౌండ్స్ లో, 108 లక్కీ డిప్స్ లో ఏదో ఒక గిఫ్ట్ పట్టుకెళ్లాలనే సంకల్పంతో వచ్చామని చాల ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం భోజనాలు చేశారు. కార్యక్రమానికి గౌరవ జస్టిస్ హైకోర్టు ఫర్ ది తెలంగాణ స్టేట్ ఆఫ్ హైదరాబాద్ సురపల్లి నందా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలో రాణిస్తూ, పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ ప్రెసిడెంట్ శ్రీ అశోక్ అగర్వాల్,, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ సలహా కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, నాయకామణులు తదితరులు పాల్గొన్నారు.

# డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని, సీఎం అధ్యక్షతన నిర్వహించాలి : దళిత బహుజన పార్టీ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని, బాబు జగ్ జీవన్ రామ్ జయంతితో కలిపి ఉత్సవ కమిటీని ఏర్పాటును దళిత బహుజన పార్టీ,జాతీయ కమిటీ వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రభుత్వానికి తెలిపారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో ఆయన మాట్లాడు తూ, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత మానవ హక్కుల ఉద్యమ పితామహులు, భారత రత్న డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఉత్సవ ములు బాబు జగ్ జీవన్ రామ్ తో కలిపి నిర్వహించే ప్రయత్నం విరామించుకోవాలని వడ్లమూరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ స్థాయిని కుదించే కుట్ర పూరిత ప్రయత్నాలు మానుకోవాలన్నారు. దేశం కోసం పీడితే ప్రజల హక్కులకోసం తన కుటుంబం, ఆయన జీవితాన్నీ త్యాగం చేసిన మహనీయుల జయంతిని, గాంధీ కాంగ్రెస్, మనువాద దోపిడీ పాలక వర్గానికి ప్రతినిధిగా ఉన్న బాబు జగ్ జీవన్ రామ్ జయంతిని, అంబేద్కర్ జయంతి తో కలిపి ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహించడమంటే, అంబేద్కర్ ను అవమాణించడమే నని ఆయన అన్నారు. ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో,ఆయన జయంతి ఏప్రిల్ 14న, ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా పాటిస్తూ, 193సభ్య దేశాలు పిలుపు నిస్తుంటే, తెలంగాణ లో మాత్రం ఆయన స్థాయి ని తక్కువగా చూపే ప్రభుత్వ ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సారి అంబేద్కర్ జయంతి ని రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన, కేంద్రం లో ప్రధాని అధ్యక్ష తన నిర్వ హించాలని, ఉత్సవ కమిటీ లల్లో కుల సంఘాల ప్రమేయాన్ని నిలువరించాలని, ఉచ్చువాల నిర్వహానకు, రాష్ట్రం లో 500 కోట్లు, కేంద్ర స్థాయిలో 5000కోట్లు కేటాయించి, ఉచ్చువాలను ఘనంగా నిర్వహిస్తూ లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరి కాలనీవాసుల విజ్ఞప్తి ఆదివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు తమ కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసనతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులకు మహేశ్వరి కాలనీవాసుల సమస్యలను వివరించి వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్స్ సదుపాయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కాలనీ అధ్యక్షుడు పాండవ్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు సుధాకర్ రెడ్డి, నరసింహ, నరేంద్ర రాజు, కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్, రవి, కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ మాదాలను పరామర్శించిన కొలన్ శ్రీనివాసరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కొలన్ తులసీ రెడ్డి కేటీఆర్ కాలనీ వాస్తవ్యులు ఆత్మీయులు సందీప్ మాదాల ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి, కాలుకి ఆపరేషన్ చేయించుకున్నరన్నా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ఆదివారం వారి ఇంటికివెళ్ళి పరామర్శించి ఆపరేషన్ వివరాలు అడిగి తెల్సుకుని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అనుకోకుండా మన ప్రమేయం లేవకుండా కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. వారితో పాటు కాలనీ వాసులు ఏలూరి సత్య (నాని), పంగా శ్రీనివాసరావు, కోయన రామకృష్ణ, కోడూరి వెంకట్, శుధీర్ వర్మ, అల్లూరి రాజు, రేణుబాబు, వేమూరి నాగరాజు, రాఘవ తదితరులు పరామర్శించటం జరిగింది.రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా..రాజీవ్ గృహకల్ప ముస్లిం సోదరులు రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పలువురు సోదరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌస్, పంగా శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, ఎం శ్రీనివాస్, సుధాకర్, దామోదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం హర్షనీయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం హర్షనీయమని బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 129 సూరారం డివిజన్ సాయిబాబా నగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు కిచెన్ ను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅ తిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్వితీయ రుచులకు చిరు నామా గా నాయుడు కిచెన్ నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మం త్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, వెంకట స్వామి, మహమ్మద్ యూసుఫ్, తారా సింగ్, కావాలి రవి తదితరులు పాల్గొ న్నారు.

# అక్షరయాన్ సాహిత్య అవార్డులు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః అక్షరయాన్ సాహిత్య అవార్డులను రవీంద్రభారతిలో ప్రదానంచేసారు. సుంకసారి రమేశ్(ఆకాశవాణి), బైసదేవదాసు(నేటినిజం), కే.యం.రాధాకృష్ణన్(సంగీత దర్శకులు), కనుమూరి జ్యోతి అతిథులుగా హాజరయ్యారు. సాహిత్య అవార్డులను ఈ సందర్భంగా ప్రదానంచేసారు.అవార్డులు అందుకున్నవారు వీరే–డా.ఎన్.అనంతలక్ష్మి, రంగరాజు పద్మజ(తరిగొండ వెంగమాంబ పురస్కారం),డా.జయప్రద సోమిరెడ్డి, గోగుశ్యామల (బండారు అచ్చమాంబ), డా.ఆర్.కమల, అనిశెట్టి రజిత(కుప్పాంబిక), డా.బండసరోజన, డా.కుసుమారెడ్డి(రంగాజమ్మ),డా.కామేశ్వరి, డా.చాగంటి కృష్ణకుమారి(కోడూరి లీలావతి),ఆకె ళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, వి.శాంతి ప్రబోధ (కోడూరి పద్మిని), పి.సదా, కడలి(యువ పురస్కారం), బి.సౌమ్య, శ్రీజ(బాలికా పురస్కారం), వలిపే రామ్ చేతన్, డి.జితిన్‌కుమార్(బాలుర పుర పురస్కారం),బర్రెడ్డి అంజన సాయి వేదాన్షి2వ తరగతి (ప్రోత్సాహక బహుమతి),స్వాతి శ్రీపాద(అనువాద శిల్పి),డా.చివుకుల శ్రీలక్ష్మి, ములుగు లక్ష్మీ మైథిలి,తిరుకోవేల కిరణ్మయి (అక్షరయాన్ మోటివేటర్ అవార్డులు),విశ్వైక(అక్షరయాన్ క్రియాశీలి అవార్డు),ఘాలి లలిత ప్రవల్లిక (బాలల శిల్పి)–మొత్తం 11 పురస్కారాలను ప్రదానంచేసారు.జ్ఞాపకాలో లీలాపద్మజం పుస్తకావిష్కరణ జరిగింది.రాచూరి శ్రీచందన స్వీయకృతుల గానం చేసారు.అక్షరయాన్ –అయినంపూడి శ్రీలక్ష్మి, స్రవ ంతి ,అనురాధ , శోభాపేరిందేవి సభను సమన్వయం చేసారు.

# ఉత్సాహంగా డిసిబెల్ డాష్ రన్

## వినికిడి సమస్యలపై అవగాహన పరుగు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ డెసిబెల్ ద్యాష్ 2025 %-% ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా మౌర్య ఫౌండేషన్, మైక్రో కేర్ ఈఎన్‌టీ ఆస్పత్రి వారి నేతృత్వంలోని హియరింగ్ అవేర్‌నెస్ మరియు కేర్ కోసం గ్లోబల్ మూవ్‌మెంట్ లిడిసిబుల్ డాష్ 2%ఎ, 5ఎ, 10ఎ%, మరియు వర్చువల్ రన్‌లి ను గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, ప్రకాష్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. డెసిబెల్ డాష్ కేవలం పరుగు మాత్రమే కాదు–ఇది వినికిడి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి మరియు వినికిడి సవాళ్లతో జీవిస్తున్న వారికి మద్దతునిచ్చే శక్తివంతమైన ఉద్యమం. రన్ ఫర్ హియరింగ్ అనేది వినికిడి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి మరియు వినికిడి లోపం ఉన్న వ్యక్తులకు సహాయం చేయడానికి మౌర్య ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమం. మన సమస్యలు ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహి ంచడం, యాక్సెస్ చేయగల వినికిడి సంరక్షణను అందించడం మరియు ధ్వని–అవగాహన కమ్యూనిటీ కోసం చర్యను ప్రేరేపించడం మా ఉద్దేశం. జూబ్లీ హిల్స్ %ఐ% కేపిహెచ్బి బ్రాంచ్‌లలో ఉన్న మైక్రోకేర్ %జుచీ% సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో మార్చి 3 నుండి మార్చి 10 వరకు ఉచిత ఇయర్ స్క్రీనింగ్ చెక్ అప్ చేయబడుతుంది అని డా. ప్రకాష్ తెలిపారు. ఈ రన్ విభిన్నమైన వ్యక్తులను మరియు సంస్థలను ఏకం చేస్తుంది. రన్నర్‌లు, వైద్యులు, పారామెడికల్ నిపుణులు, ఐటీ కంపెనీలు, ఫార్మాస్యూటికల్ దిగ్గజాలు, క్రీడా ప్రముఖులు, సామాజికవేత్తలు, కళాకారులు, ప్రభావశీలులు, ప్రముఖ పౌరులు, రాజకీయ నాయకులు మరియు ఆరోగ్య ఔత్సాహికులు దీనికి హాజరవుతున్నారు. వినికిడి ఆరోగ్యానికి విశ్వవ్యాప్తంగా ప్రాధాన్యతనిచ్చే ప్రపంచాన్ని సృష్టించడానికి, చికిత్స చేయని వినికిడి లోపం యొక్క సవాళ్ల నుండి పూర్తి జీవితాన్ని గడపడానికి అన్ని వయస్సుల వ్యక్తులను శక్తివంతం చేయడం. డెసిబెల్‌డాష్ ద్వారా, మేము సమిష్టి చర్యను ప్రేరేపించడం, అవగాహన పెంపొందించడం మరియు వినికిడి సంరక్షణ, జీవితాలను మార్చడం మరియు మరింత సమగ్రమైన, ధ్వని–అవగాహన కమ్యూనిటీని నిర్మించడం కోసం ప్రాప్యత చేయగల పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము". ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. అశ్విని అమరేశ్వర్ వినికిడి ఆరోగ్యం గురించి ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం, ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం మరియు వినికిడి లోపాలతో ఉన్న వ్యక్తులను కలుపుకొని మరియు ఆకర్షణీయమైన కార్యక్రమం ద్వారా మద్దతు ఇవ్వడం మా లక్ష్యం అని తెలిపారు...

## హై కోర్టు కాలనీలో 4 నుంచి 6 వరకు శ్రీ వరసిద్ధి వినాయ స్వామి వారి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హై కోర్టు కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బి. శ్రీనివాస్, అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి టి. నాగరాజు, కోశాధికారి సత్యనారాయణమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 4వ తేదీ మంగళవారం 108 కలశములతో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి సామూహిక అభిషేకము, అలంకారము, సహస్ర మోదక మహా గణపతి హోమము, సాయంత్రం శ్రీ శవపాదమంజరి కూచిపూడి నాట్యాలయం చికీర్ష శైలూషి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులుదేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డిలు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఉత్సవాలలో బాగంగా 5వ తేదీ బుధవారం 108 కలశములచే అమ్మ వారికి సామూహిక అభిషేకము, అలంకారము, శ్రీ మహా చండీ యాగము, అమ్మ వారి శేష వస్త్రాల వేలంపాట, 6వ తేదీ గురువారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి భక్తులచే 108 కలశములచే అభిషేకము, అలంకారము, శ్రీ మన్యు సూక్త హోమము, సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవము, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు వివరించారు.

## శ్రీ పురం కాలనీలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవ వేడుకలు

### హాజరై ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలోని శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకలలో భాగంగా ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రయ్య, బిజెపి నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జానపదగీతాల పోటీలు




బాలలకు జానపదగీతాల పోటీలను చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల,రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఉపేందర్ రెడ్డి ,సాహితీవేత్త కసిరెడ్డి వెంకటరెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.రచయిత్రి డాక్టర్ వనిత(హంస హోమియో మెడికల్ కళాశాల) ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాలలకు జానపద గేయాల పోటీలను నిర్వహించారు. సహారా (సెయింట్ అగస్టన్ హైస్కూల్ విద్యార్థిని జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి), ఏ.అయ్యర్(బేగంపేట మహిళాడిగ్రీకళాశాల విద్యార్థిని –సీనియర్ విభాగంలోప్రథమ బహుమతి)బహుమతులను అందుకున్నారు. విజేతలను అతిథులు అభినందించారు : **ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## మజ్లీస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌కు ఘన సన్మానం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కార్వాన్ నియోజకవర్గంలో స్థానికంగా ఉండే పలు బస్తీల నేతలు ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌నుకల్సి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే నియోజకవర్గంలోని పలు ప్రాం తాల్లో పార్టీ జెండాలను ఆవిష్క రిం చారు. ఈ కార్యక్ర మం లో పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొని, అనంతరం నినాదాలు చేస్తూ దారుస్సలాం పార్టీ ప్రధాన కార్యాలయానికి తరలివెళ్లారు.

## సీనియర్ సిటిజన్స్ ఫోరం లైబ్రరీ ప్రారంభం

### రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నాగోల్ డివిజన్‌లోని శ్రీసాయి నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక ఆవశ్యకత మాత్రమే కాకుండా, అన్ని వయస్సుల వారికి విజ్ఞానాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయన్నారు. సీనియర్ సిటిజన్ల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయం వారికి సమాజంతో మరింత మమేకమయ్యేలా చేస్తుందని, పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించడంలో ఈ తరహా గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సాయి నగర్ లోని ప్రస్తుత సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటికి త్వరలోనే పరిష్కార మార్గం చూపేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, సురేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, గణేశ్ నాయక్, గ్రంథాలయ ఫోరం ప్రతినిధులు దయానంద్ రెడ్డి, శ్రీనివాస చార్యులు, రామచంద్రా రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రేవంత్, ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు లోకేశ్ రెడ్డి, జేబీ గౌడ్, అరుణ్, కిరణ్, శివ, స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతతో మెరిసిన 'పుష్పాలంకరణ' పోటీ



హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన అంతర్‌కళాశాల పుష్పాలంకరణ పోటీ ఘనంగా ముగిసింది. వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రొఫెషనల్ ఫ్లోరిస్టు కలిసి ఫ్రీ స్టైల్, ఫ్లవర్ డెకరేషన్, ఇకెబానా, బొకే మేకింగ్ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీలో హరియోం శుక్లా (%×ఎవీ% హైదరాబాద్) ఫ్రీ స్టైల్ విభాగంలో ప్రథమ స్థానం సాధించగా, శివప్రసాద్ (రీజెన్సీ కాలేజ్) పుష్పాలంకరణ విభాగంలో విజేతగా నిలిచారు. ఇకెబానా విభాగంలో దివ్యాంష్ గుప్తా (కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా), బొకే మేకింగ్‌లో సునిధి నాయర్ (%×ఎవీ% హైదరాబాద్) విజేతలుగా నిలిచారు.ప్రముఖ పరిశ్రమ నిపుణులు, ఇకెబానా మాస్టర్ హొ–కికు ఏ వినీతా సునీల్ కుమార్, హొకా సుకన్యా రెడ్డి, ఇతర ప్రొఫెషనల్స్ జ్యూరీగా వ్యవహరించారు. ఐహెచ్‌ఎం ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ, పుష్పాలంకరణ ఆతిథ్య రంగంలో కీలకమైన అంశం అని, విద్యార్థులకు ఈ పోటీ సృజనాత్మకతను మెరుగుపరచే వేదికగా నిలుస్తుందన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ కాలనీల్లో కార్పోరేటర్ లచ్చిరెడ్డి మార్నింగ్ వాక్

### కాలనీల శుభ్రత విషయంలో శ్రద్ద వహించాలి

### లేదంటే చర్యలు తప్పవు –సానిటేషనే సిబ్బందికి కార్పోరేటర్ సూచన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మార్నింగ్ వాక్ నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీల్లో చెత్త కుప్పలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకొని శానిటేషన్ సిబ్బందిచే తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. కాలనీల్లోని చెత్త కుప్పలను ఎప్పటికపుడు తొలగించి కాలనీలను శుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ యాదయ్య, ఎస్‌ఎఫ్‌ఎ బాలక్రిష్ణ, పురుషోత్తమ్, మై రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు

- అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు (నగదు పారితోషకం)
- మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్
- మిర్యాలగూడలో బి కిరణ్‌కు నగదు బహూకరణ




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగొరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్పులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ గారు మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉ గోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా



కళాశాల అధ్యాపక బృందం కే దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి., పద్మా, మంజుల, , గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మిర్యాలగూడలో...** ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమ ంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతాం

- యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి
- ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ,




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని, యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. ఆదివారం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ,నేటి యువత రాజకీయాలకు రావాలని అన్నారు. ప్రస్తుతం దేశం లో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ తరుణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐకమత్యంతో ఉండాలి, రాజకీయాలను,ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని,ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసింది, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదలయ్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీ ...రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్ తో పాటు నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఇస్తామని ప్రకటించిందని, విద్య, ఉపాధి కల్పనకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు. యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్ కు 1000కోట్ల గ్రాంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీలతో నెలకొల్పిన పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాన్ని అమలు చేయాలన్నారు. కోర్టు వివాదాలు,న్యాయ వివాదాలు లేకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. ఉద్యోగాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారం చేసేందుకు రూ.వెయ్యి కోట్లతో యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలి లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, లింగం రవి, వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్ ,...రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.బాలకృష్ణ, ఎల్లంకి మహేష్, శ్రీనాథ్ రెడ్డి, మొగిలి లక్ష్మణ్, సురేందర్, షేక్ మహమూద్, రాజ్ కుమార్,శివకుమార్, చంద్రశేఖర్, చిరంజీవి,మానస్ కుమార్, మార్కపూరి సూర్య, మస్క సుధీర్లతో పాటు 25 జిల్లాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బంగారును ఆన్‌లైన్‌లో డెలివరి చేస్తానంటూ అమాయకులను మోసగించిన నిందితుడి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి,పలువురు అమాయకులకు ఆన్‌లైన్‌లో మార్కెట్‌కన్న తక్కువ ధరకే బంగారును డెలివరి చేస్తానంటూ నిండా మోసగించిన ఓ నిందితుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... తాగుడుకు బానిసైన నిందితుడు సరూర్‌నగర్‌కు చెందిన జాలే చంద్రశేఖర్‌రెడ్డి (32),తన విలాసాలకోసం ఏకంగా మార్కెట్‌లో అధిక ధర పలుకుతున్న బంగారంను తాను ముంబాయినుంచి దిగుమతి చేసుకుని,ఆన్‌లైన్‌ద్వారా తక్కువ ధరకే బంగారాన్ని అందజేస్తానంటూ వెబ్‌సైట్‌లో ప్రకటన ఇచ్చాడు. ఈ ప్రకటననుచూసిన కోఠికి చెందిన 75ఏళ్ళ వృద్ధుడు,నిందితుడికి వాట్సాప్ కాల్ చేసి,పూర్తి వివరాలు తెలుసుకుని,బంగారంకోసం ఆర్డర్ ఇచ్చాడు. అందుకు నిందితుడు వేర్వేరు బ్యాంకుల పేరిట డబ్బులను అతని బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించాడు. నిందితుడి సూచన మేరకు గత ఏడాది డిసెంబర్ నెలలో 10 గ్రాములకు రూ. 50వేల చొప్పున, రూ.5లక్షల రూపాయలను వేర్వేరు బ్యాంకులద్వారా నిందితుడికి బదిలీ చేశాడు. అయితే నిందితుడు సకాలంలో బాధజతుడికి బంగారంను డెలివరి చేయలేకపోయాడు. దీంతో బాధితుడు నిందితుడికి వాట్సాప్ కాల్‌చేస్తే, క్రిస్టిమస్ పండుగలు ఉన్నందున,మరింత డబ్బులు చెల్లిస్తే, ఇంకా ఏక్కువ బంగారాన్ని డెలివరీ చేస్తానని,గత నెల 15వ తేదిన బాధితుడికి తెలిపారు. అందుకు బాధితుడు తిరిగి నిందితుడికి కాల్‌చేస్తే,సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో, తాను నిండా మోసపోయానని భావించి, బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడిమీద నిఘావేసి, ఏట్టకేలకు నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి మొబైల్ ఫోన్,సేవింగ్ బ్యాంక్ పాస్ బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాద్‌రావు,ఎస్.ఐ. పి.వి.ఎస్. అభిషేక్,కానిస్టేబుళ్లు హెచ్. శేఖర్,జి. క్రాంతికుమార్‌రెడ్డిలు ఉన్నారు.

## వెల్లువెత్తిన ప్రజాభిమానం ... గజమాలతో సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా డివిజన్ నేతలు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్ మైనారిటీ సెల్ సీనియర్ లీడర్ జాకీ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ లు వారి అనుచరులతో కలిసి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై డివిజన్ కు నగరంలో గొప్ప కీర్తిని సాధించి పెట్టారన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ ప్రజానేతలుగా ఎదుగుతున్న కార్పొరేటర్ దంపతులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని కొనియాడారు. ఈ అవకాశంతో డివిజన్ మరింత ప్రగతి పథంలో నడిచేందుకు అవకాశం లభించిందని అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో మరో మారు హిమాయత్ నగర్ డివిజన్లో మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులదే విజయమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోఠిలోని హస్మత్‌గంజ్‌లో భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ సమావేశం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి సామూ హిక ఊరేగింపు నిర్వహణపై భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ కోఠిలోని హస్మత్ గంజ్‌లోకమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం కమిటీ అధ్యక్షులు డా. భగవంత్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏప్రిల్,6వ తేదిన జరిగే శ్రీరామ నవమి శోభయాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో సభ్యులు రామారాజు,కరోడిమల్,మెట్టు వైకుంఠం,మహేంద్ర వ్యాస్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బెదిరింపులు

## - జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే అనుచరులు అధికారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆరోపించారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శ్రీదుర్గా నగర్, శివం హిల్స్ కాలనీ నుంచి ప్రగతి నగర్, ప్రియదర్శిని కాలనీ, కుంట్లూర్ రోడ్డుకు వెళ్లే ప్రధానమైన రోడ్డు 20 ఏండ్లుగా ఉన్న సమస్యను పరిష్కరించి నూతన సీసీ రోడ్డును కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని కార్పొరేటర్లు చేసిన అభ్యర్థన మేరకు ప్రజలనుంచి వస్తున్న టాక్సులను ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరడంతో ప్రతినెల జిహెచ్ఎంసి నుండి కోటి రూపాయల వరకు కనీస మౌలిక సదుపాయాలు కేటాయిస్తున్నారని, రోడ్డు బడ్జెట్ శాంక్షన్ కొరకు సహకరించిన మేయర్ విజయలక్ష్మికి ఇంతకుముందున్న కమిషనర్ అమరపాలికి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాగా, గత ప్రభుత్వంలో తనతో పాటు పనులను పర్యవేక్షించేందుకు, ఇతర మాధ్యమంలో వచ్చిన జీహెచ్ ఎంసీ, హెచ్ ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ డీఈ, ఏఈ, డబ్ల్యూఐ అధికారులకు ఎమ్మెల్యే పీఏ ఫోన్ చేసి కార్పొరేటర్ వెంట వెళ్లకూడదని, వెళ్తే మీకు ట్రాన్స్ఫర్, సస్పెన్షన్లు ముందు ముందు ఉంటాయని అధికారులను బెదిరింపులకు గురి చేసి అధికారిని ట్రాన్స్ఫర్ చేయడం ఆరోపించారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత అధికారులకు స్వతంత్రం వచ్చింది. రాచరిక పాలన నుండి ఎమ్మెల్యే చెప్పు చేతల నుండి విముక్తి కలిగిందన్నారు. మరో సంవత్సర కాలంలో మిగిలి ఉన్న పనులను పూర్తిగా అన్ని మాలిగా సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్,మాధవ రెడ్డి,రాజేశ్వరి, కృష్ణ గుప్తా,నక్క రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్,నర్సింహా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, దామోదర్,లక్ష్మా రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,హరి ప్రసాద్,నరసింహుడు మరయు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియ చెప్పాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మన హిందూ ధర్మాలను, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ అన్నారు. ఆదివారం ఆనంద్ బాగ్ లోని లలిత పరమేశ్వరి దేవాల యంలో త్రిశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...భారతదేశ సంస్కృతి – సంప్రదాయాలు చాలా గొప్పవని, అవి సదా ఆచరణీయమన్నారు. హిందూ ధర్మాలను, సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచిం చారు. నిత్య సంధ్యావందనం, గాయత్రీ మంత్ర జపం చేయడం ద్వారా మనిషి ఉన్నత స్థితులకు చేరుకోగలరన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన త్రిశక్తి సేవా సంఘ సభ్యులను ఈ సందర్భంగా కార్పొరే టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమారి, సునీతా, శైలజ, రవికుమార్, రామ సాయిబాబు, హర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మొత్తంలో చోరీ చేసిన, ఇంటి యజమానిపై చర్యలు తీసుకోని పోలీసులు : చుచేండర్ రావు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : నేను ఇంట్లో లేని సమయం లో, ఇంటి యజమాని డి. శ్రీధర్, తన ఇంటి తాళాలు పగల గొట్టి డబ్బు తో సహా బంగారు రింగు, విగ్రహం, విలువైన వస్తువులు దొంగతనం చేసారని, బంజారాహిల్స్ కు చెందిన పి. స చెంద్రరావు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ, ఇదే విషయం లో, స్థానిక బంజారాహిల్స్ పోలీ సులకు పిర్యాదు చేయగా అక్కడి సి ఐ, విచారణ కోసం పోలేసులను పంపగా, ఇంటి తాళాలు పగల గొట్టి, వస్తులు చోరీ జరిగినట్టు నిర్ధారించుకుని, ఇంటి యజమానితో మాట్లాడి లోపాయి కారి ఒప్పందం చేసుకుని, తన పిర్యాదు కాగితా లను తనకే ఇచ్చి, ఇళ్ళు కాలి చేసి వెళ్లాలని హెచ్చరించారాని వాపోయారు. సుమారు 32వేల రూ పాయలు, విలువైన విగ్రహం, కంప్యూటర్, కాంటీం కోసం కొనుగోలు చేసుకున్న గ్యాస్ సిలిండర్లు, పెద్ద స్టో లు, ఇతర విలువైన వస్తువులు శ్రీధర్ దొంగి లించరాని తెలిసీ అతనికే వత్తాసు పలికిన పోలీసు లపై, శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని, నగర పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేయనున్నట్లు సుచేద్ర పేర్కొన్నారు.

# కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అవార్డులు

**• చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞశర్మ •ఆకట్టుకున్న బిందు మాధవి, భావన కూచిపూడి నృత్యం**






కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడి నృత్య కళా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆదివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. నగరంలోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో కళాకర్ తెలుగు టీవీ, శివనంది అవార్డ్స్ 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నృత్య పోటీలలో హైదర్ నగర్ లోని రుహాని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకు రాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యం లో నిర్వహించిన బిందు మాధవి, భావనల తోపాటు పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు దైవజ్ఞ శర్మ అవార్డులు ప్రధానం చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రుహనా కూచిపూడి నృత్య అకాడమీ బృందాన్ని ఆయన ఆశీర్వదించారు. కూచిపూడి నృత్యాన్ని ప్రోత్సహిస్తున్న రుహాన కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు. చిన్నారులు తమ వయస్సుతో సంబంధం లేకుండా అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాఖర్ తెలుగు టీవీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ లో మెడికవర్ హాస్పిటల్ చందానగర్ సౌజన్యంతో ఆదివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, ఆర్బీఎస్, పల్స్ ఆక్సిజన్ లెవెల్స్, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ ఇబ్రహీం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అందుకోసం నిత్య వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలన్నారు. సాధ్యమైనంతవరకు ఆకుకూరలు, పండ్లు, పాలు, పాల ఉత్పత్తులను, గుడ్లు, చేపలు, వైట్ మటన్ వంటి ఆహారాలను తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న మార్పుల వలన యాంత్రిక జీవితం గడుపుతున్న నేటి మానవుడు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించి వారి సూచనలు సలహాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ శిబిరంలో 90 మందికి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ ఫేర్ నాయకులు సీతారామయ్య, సురేష్, సుమన్ రెడ్డి,మంగపతి, విజయ్ కుమార్ తదితరులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు, మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు మరియు పిల్లలకు 90 మందికి వైద్యసేవలు అందించారు

## బాల కవులకు సత్కారం



ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూష్ : అక్షర యాన్ రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా అక్షర యాన్ బాలుర విభాగంలో అక్షరయాన్ పక్షాన ముగ్గురు బాల కవులు వలిపె రామ్ చేతన్ , డి జతిన్ కుమార్ లను బతుకమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాచేపల్లి బుచ్చయ్య మరియు అధ్యక్షులు డాక్టర్ బండారు సుజాత శేఖర్ క్యాష్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా. ఈ సందర్భంగా అక్షర కళా విభాగ్ పక్షాన అధ్యక్షులు డాక్టర్ బండారు సుజాత శేఖర్ బృందం పాడిన పాటలు అందరిని అలరించాయి. సాహిత్యము కవిత్వంపై ఆమె రాసిన పాటలు వైశిష్టాన్ని వివరించాయి

## ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్స్ సభ్యుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.